
# జీవన ఋతువులు

## కొమ్మిడి మత్స్యేంద్ర రెడ్డి



“పదకొండు గంటలకు కొత్త కలెక్టరుగారు చార్జ్ తీసుకుంటున్నారు అందరూ సీట్లలోనే కూర్చోండి!” పి ఏ హెచ్చరికతో ఎవరి కుర్చీల్లోకి వాళ్ళొచ్చి కూర్చున్నారు కొత్త కలెక్టరు ఎలా వుంటాడో వూహించాలని ప్రయత్నిస్తూ

ఈ వార్త తెలిసిన వారం రోజుల నుండీ భారతి మాత్రం గతంలోనే బ్రతుకుతూంది

ఎన్నేళ్ళయింది? పదేళ్ళయిందేమో

ఎమ్మే మొదటి సంవత్సరం టెర్మ్ హాలీడేస్‌లో హిస్టరీ డిపార్టుమెంటు, స్టడీ టూర్ చేసినప్పుడు మొదటి సారిగా అతడి పరిచయం ఏర్పడింది

“ఏమిటీ అందరూ తాజ్ సౌందర్యాన్ని తనివితీరా అనుభవిస్తుంటే మీ రిక్కడ ” చేతులు ముందుకు కట్టుకుని, పక్కగా వస్తూ అన్నది

తాజ్‌మహల్ వెనకభాగం పిట్టగోడపై మోచేతు-లానించి వంగి నిల్చున్న మాధవ నిటారయ్యాడు ఆమె కంఠధ్వనికి “ఆఁ ఏదో చూస్తున్నాను!” నవ్వాలని ప్రయత్నిస్తూ యిబ్బందిగా అన్నాడు

అతడి మొహమాటాన్ని, ఆడపిల్ల తనంతట తానుగా పలకరించినప్పుడు కలిగిన ఆ తడబాటునూ చూస్తూ, స్వచ్ఛంగా నవ్వింది భారతి “అదే! అందరూ అక్కడవుంటే మీరు మాత్రం ఒంటరిగా ఈ నీటిని చూస్తున్నారేమిటీ, అని ” మళ్ళీ అదే మాట అడుగుతూ

“చక్రవర్తి పవిత్ర ప్రేమకు, ప్రత్యక్ష సాక్షయిన ఈ యమునను చూస్తుంటే ఆ నీటిలో అప్పటి దృశ్యాలు కనిపిస్తున్నట్లనిపిస్తుంది జాగ్రత్తగా వినండి భారతిగారూ ప్రవహిస్తున్న ఆ శబ్దాల్లో ఆ ప్రేమ గాథ వినిపించడంలేదూ ? నాకు మట్టుకు ఆ తాజ్‌మహల్ కంటే, ఈ యమునే అపురూపమూ అదృష్టవంతురాలూ అని-పిస్తున్నది ”

శశికాంతుడి చల్లని కిరణాల జల్లులలో తడిసి ముద్దయి పులకరించి పోతున్న ప్రకృతి మెత్తగా చల్లగా వీస్తున్న పిల్ల గాలికి ఎగిరి ముందుకు పడిన జుత్తూ చెంపలపై నిండుగా గొంతుకపై దాకా దట్టంగా పెరిగిన గుబురు గడ్డం తన్మయత్వంతో చెప్పుకుపోయే అతడిని కనురెప్ప కూడా కొట్టకుండా చూస్తుండి పోయింది

ఆరు నెలలుగా గమనిస్తూంది క్లాసులోనూ, బయటా అత డెప్పుడూ ఎవరితోనూ మాట్లాడడం గాని కలవడంగాని చూడలేదు ఎంతో అవసరమయితే తప్ప, ప్రొఫెసర్స్‌తో కూడా ఎప్పుడో అదీ ముక్తసరిగా హీరోయిన్స్‌గా పేరు తెచ్చుకున్న అమ్మాయిలు కామెంట్లు చేసినా వినీ, వినబడనట్టే వెళ్ళిపోయేవాడు బస్సు దిగగానే క్లాసూ లేకపోతే, ఏ చెట్టు క్రిందనో తల క్రింద చేయి మలచుకుని వెల్లకిలా పడుకోవడం అదీ తప్పితే, లైబ్రరీ అతడి దిన చర్యను తానెంతో జాగ్రత్తగా గమనించింది

“ఎక్కడి కెళ్ళాలి? అయ్ విల్ డ్రాప్ యూ!

నడచి వెళ్తున్న అతడి పక్కగా కారాపి, అడిగింది ఒకనాడు.

వులిక్కి పడి, పక్కకు గెంతినంత పని చేశాడు కారు పైకే వచ్చేసినట్టు

కిటికీలోంచి వంగి మళ్ళీ అడిగింది వచ్చే నవ్వాపుకుంటూ

ఫరవాలేదండీ దగ్గరే తత్తరపాటుగా జవాబిచ్చాడీసారి

"మరేం ఫరవాలేదు! డోర్ తెరిచి ఆహ్వానించింది

థాంక్సండీ కాని కాని నేను లైబ్రరీ కెళుతున్నాను! ఎప్పుడు ఎటువైపు నుండి తప్పించుకు పోవాలా అన్నట్టు దిక్కులు చూస్తూ నసిగాడు

ఇంకేం అనలేక పోయింది ఆ తర్వాత

అప్పటినుండే అతడంటే ఏదో కుతూహలం ఆ వ్యక్తిత్వమంటే గౌరవం అప్రయత్నంగానే పెరిగి పోయినయి కాని పరిచయం మాత్రం ముందుకు సాగలేదు

ఈ ఇరవై రోజుల యాత్రలో, అతడితో యిప్పటి-దాకా ఎవరికీ సాధ్యపడని స్నేహానికి బీజం వెయాలని ముందే నిశ్చయించుకుంది

"నన్ను చూసి మీరూ పరధ్యానంలో పడిపోయారే " బెరుకు కాస్త తగ్గినాక చిరునవ్వుతో అన్నాడు మాధవ

ఆలోచన్లలోంచి తేరుకుంటూ నవ్వింది భారతి

"ఏడడుగులు కలసి నడిస్తే వారు వీరవుతారని అంటారు కొందరి విషయంలో నాలుగు మాటలతో నే, అభిరుచులు అతుక్కు పోతాయేమో మరి!" మృధువుగా అంది

ఆ పలుకుల్లోని భాష్యాన్ని చదవాలనే ప్రయ-త్నించాడు మాధవ్ ఆ క్షణం

కాని, అంతలో నే అద్దుకుంది భారతి

"ఫ్రాంక్‌గా చెప్పాలంటే మాధవగారూ మీతో స్నేహం చేయాలని. యూనివర్శిటీలో మిమ్మల్ని చూసినప్పటి నుండీ ప్రయత్నిస్తున్నాను మీరెప్పుడూ అవకాశమే ఈయలేదు ఎందుకు? మీకు పరిచయాలు నచ్చవా?' ఎంతో తేలిగ్గా అందా-మనుకున్నా సూటిగానే అడిగేసింది అడిగినాక, అతడేం చెప్తాడోనని నిరీక్షించింది

## వాస్తవం

పదవుల కోసం
పార్టీలు మారుతున్న
పాలకులకన్నా
పట్టెడు మెతుకు కోసం
పడుపు వృత్తి చేస్తున్న
పతిత మిన్న!

—గాధిరాజు మధుసూదనరాజు

వెంటనే జవాబియ్యలేదు మాధవ గోడ నానుకుని బొటన వేలితో మెరుస్తున్న చలువ నేలపై గీతలు గీస్తూ వుండిపోయాడు

పరిచయాలు వింత అనుభూతులు భారతిగారూ! మిమ్మల్ని మొదటి సారిగా చూసినప్పుడు నాకూ మీకు లాగే అనిపించిందంటే నమ్మరేమో! కాని కాని నేను పెరిగిన పరిస్థితులు నా వాతావరణం ఇతరులపట్ల నా ప్రవర్తనని, దృక్పధాన్ని మార్చేసినయి బుద్ధి తెలిసినప్పటినుండీ నా అంతట నేనుగా ఎవరితో నూ పరిచయం పెట్టుకో-లేదు స్నేహం చేయలేదు చెయాలని కూడా ప్రయత్నించలేదు అది నా బలహీనతే కావచ్చు మరి!

అదేమిటి అంత ఒంటరితనం ఎలా భరిస్తు-న్నారు ? వింతగా తోచిన అతడి మాటలకు విస్మయంగా అడిగింది విశాలమయిన కనుదోయిని టప టప లాడిస్తూ

నవ్వాడు మాధవ

పసివాడి నవ్వులా అమాయకంగా ప్రతిఫలిస్తున్న ఆ దరహాసం ఆమెను ముగ్ధురాలిని చేసింది

ఏమో గతంలోని ప్రతి అనభవం నన్ను ఏకాంతం వేపే తోసుకుంటూ పోయింది చివరకు ఆ ఏకాంతంలోనే ఆ నిశ్శబ్దంతోనే ముచ్చటించడం నేర్చుకున్నాను బ్రతకడం అలవాటు చేసు-కున్నాను


కాని ఈ అరగంటలోనే నాతో మాత్రం ఎంతో పరిచయమున్న వాడిలా కలసిపోయారు మీ జీవితమేమిటో నాకు తెలియదంటే మీకు చెప్ప-గలిగిన దాన్ననీ అనుకోవడం లేదు కాని కాని మాదవగారూ స్నేహంలో మల్లెలంత గుబా-ళింపు వుంది మీరన్నట్టు ఈ యమునకున్నన్ని మధురానుభూతులూ వున్నాయి ఎటొచ్చీ వాటిని పొందే నేర్పు మనకుండాలి అంతే ! అల్లరిగా సందడి చేస్తున్న వెంట్రుకలను వెనక్కు తోసు-కుంటూ ఎగిరెగిరిపోవాలని వుబలాటపడుతున్న పైటను వేళ్ళతో నొక్కిపెడూ మంచస్వరంతో అంది


తదేకంగా ఆమె హావాబాలనే గమనిస్తున్న మాధవ గుండెల్లో విపరీతమ్మైన సంచలనం చెల-రేగింది ఆ వెన్నెలకన్నా మల్లెలకన్నా మత్తయిన పరిమళం, వాస్తుశిల్పి అపురూపంగా చెక్కి-నట్టున్న ఆ రూపం ప్రతి కదలికలోంచి అలలు అలలుగా వచ్చి తాకుతున్నప్పుడు పూర్తిగా

తాకేంత దగ్గిరగా, ఒక విదమ్మైన నృత్య బంగిమలో నిల్చున్న భారతినే చూస్తుంటే అనిర్వచనీయ-మ్మైన వుద్వేగం అతడిని వుప్పెనలా ముంచెత్తి వుక్కిరి బిక్కిరి చేసింది ఇన్నాళ్ళు గుండెల్లోనే గూడులా నిర్మించుకున్న ఒంటరితనం ఆమె సాంగత్యంలో భళ్ళున పగిలిన అనుభూతి ఎగసిపడిన ఏవేవో కోరికలూ బావాలూ ఆద్యా-త్మకంగా చూస్తుండిపోయిన అతడి చూపులకు అడ్డంగా ఒక కన్నీటి పొర చప్పున తెరగా వాలింది

★ ★ ★

ఏమిటీ దిక్కులు చూస్తూ ఎదో వెదు-క్కుంటున్నారూ మూడు రోజుల తర్వాత బృందావనంలో నడుస్తున్నప్పుడు అడిగింది భారతి



ఈ పిల్లగాలిలో తేలిపోతున్న వేణు నాదాలు వింటున్నాను నిజం భారతీ అలనాటి నీలమేఘశ్యాముడు ఇప్పటికీ ఇక్కడే ఎక్కడో ఏదో చెట్టుమాటున ఇంకా దాక్కున్నాడేమోననిపిస్తోంది ఏదో పొదచాటున ఇంకా రాధమ్మతో గుసగుసలు పోతున్నాడేమోనన్న భ్రాంతి

అబ్బ! ఎంత అందమైన భ్రాంతి అది! పది రోజులు అతడి నీడగా మెదలిన భారతి విపరీతంగా చలించిపోయిందా పూహాకు మొట్టమొదటిసారిగా తనే ఆ రాధమ్మగా మాధవుడితోపాటు. ఆ బృందావనిలో కరగి లీనమై ఆ వాయు తరంగాల్లో కొట్టుకుపోతున్నట్టనిపించింది

నాలుగు గంటలపాటు గడిచిన ఆ బృందావనిలోనే ఎంతో కాలంగా లోలోనే సుళ్ళు తిరుగుతున్న వారి స్నేహానికి ఆరోగ్యకరమైన అంకురార్పణ జరిగింది

ఈ క్షణంనుండీ నేను భారతిని నీవు మాదవ! ఇప్పటిదాకా వున్న ఆ 'గారూ' అన్న రెండక్షరాలనూ శాశ్వతంగా చెరిపేస్తున్నాను!

మనసారా నవ్వాడా మాటలకు మాధవ జీవితంలో మొదటిసారిగా

రెండవ సంవత్సరంలోకి ప్రవేశించేసరికి.... ఆ స్నేహలత ఎన్నో యుగాల కాలాన్ని నింపుకుని బలంగా అల్లుకుపోయింది

'నీజ్ఞాపకం నా జీవితంలోనే 'అతి ముఖ్యమైన



ఇటీవల అంతర్జాతీయముగా జరిగిన ఉత్సవములలో ఇంగ్లండు, జర్మనీ, బెల్జియం, హాలెండు పర్యటించి (మాస్క్డ్ డాన్సెస్) ఆంధ్ర దేశపు ప్రతిరూపు నాట్యములలో శివతాండవ ప్రదర్శనలిచ్చి వచ్చిన కూచిపూడి నాట్యాచార్యులు శ్రీమాన్ సి. ఆర్. ఆచార్యులుగారు (అహమ్మదాబాదు)

## జీవన ఋతువులు

సంపుటిన భారతీ మనిషికి మరో మనిషిని మించిన తోడు ఈ సృష్టిలో వేరొకటి వుండదన్న నీ సాంగత్యమే బోధించింది

లైబ్రరీ మెట్లు దిగుతున్న భారతి ఆ మాటలన్న మాధవ వేపు తలతిప్పి చూసింది. అలా అనుకోవడానికి కారణం నాకన్నా అదిగో అటుచూడు ఆ ఆకాశాన్ని అందుకుంటున్న నీ వ్యక్తిత్వానిది మంచి మనసుది! అంటూ

ఆ తర్వాత హఠాత్తుగా ఆమె కాలేజికి రావడం మానేసింది నెలరోజుల తర్వాత వచ్చినప్పుడు మాత్రం ప్రకృతిలో ఏదో భయంకరమైన విధ్వంసం జరిగినంత అలజడి ఆ మంగళ సూత్రాలనూ ఆ పాదాలకు మెట్టెలను చూస్తూనే నిశ్చేష్టుడై, పాలిపోయిన ముఖంతో నిల్చున్న మాధవ భారతిలోని నరాలన్ని పటపటమని తెగిపోతున్నట్టనిపించింది

నాన్నగారి బిజినెస్ పూర్తిగా దెబ్బతింది మాధవా చేసిన అప్పులకు ఇల్లు వేలానికొచ్చింది ఇన్నేళ్ళు పార్ట్‌నర్‌గా వున్నాయన్ను ఆదుకోమంటే ఆయన తన కొడుక్కి నాతో పెళ్ళి జరగాలని షరతు పెట్టాడట నోటమాట లేక నిలబడిపోయిన మాదవ ఏమీ అడగకపోయినా అన్నీ చెప్పవలసిన బాధ్యత తనపై వున్నట్టుగా కలవంచుకుని చెప్పుకు పోయింది

నిర్ణయాన్ని నాకే వదలి చేతులు నులుముకుంటూ నాముందు నిల్చుని డాడీని చూస్తూంటే మాధవా అప్పటి దాకా అన్ని రోజులూ బిగబట్టిన దుఃఖం ఇక ఆగలేదు అతడి భుజంపై తలవాల్చి చాలా సేపటిదాకా ఏడుస్తూ వుండిపోయింది


"జీవితం లో ఆమె పోరాటాన్ని అతను తన పోరాటంగా స్వీకరించాడు. అదే వారిద్దరి అనుబంధం అయింది!"

యద్దనపూడి సులోచనారాణి

కలం నుండి వెలువడ్డ మరో సుమధుర నవల

'మనోభిరామం'


చదవండి! వెల: రూ. 15


శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి ఇటీవలి పునర్ముద్రణలు!

| | |
|---|---|
| సెక్రటరీ | .. 25=00 |
| అనురాగగంగ | .. 22=00 |
| కలలకోగిలి | .. 22=00 |
| అభిశాపం | .. 20=00 |
| ఆరాధన | .. 12=00 |
| ఆత్మీయులు | .. 12=00 |
| జాహ్నవి | .. 18=00 |
| శ్వేతగులాబి | .. 18=00 |

ఈ పుస్తకాల కోసం మీదగ్గర లో వున్న పుస్తక విక్రేతని అడగండి! లేకపోతే తెప్పించి పెట్టమనండి. వీలుకాదంటే మీకు కావల్సిన పుస్తకాల మొత్తం ధరలో 1రూ. తగ్గించి ఎమ్.వో. చేయండి! ఆ 1రూ.కి V.P. పోస్టులో పంపిస్తాము.

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ 3237, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-500003




అప్పుడూ ఏమీ మాట్లాడలేదు మాధవ్ భావమే తప్ప భాష పూర్తిగా మరచిపోయిన స్థితి

ఆ తర్వాత ఆ తర్వాత ఆ తర్వాత ఎన్నేళ్ళ జీవితం ఎన్ని వంకర గీతలు ఎన్ని శత కోట్ల సత్యాలు ఇన్నేళ్ళయ్యాక ఇప్పుడు మళ్ళీ మాధవను చూడబోతూంది ఎంత చిత్రం! టేబుల్ క్రిందికి వంగి ఎవరూ చూడకుండా కళ్ళు తుడుచుకుంది భారతి

* * *

"దొరగారు వచ్చేశారు వచ్చేశారు సుడిగాలిలా దూసుకు వచ్చిన దఫ్తరీ రామయ్య చెప్పిన మరుక్షణం సుడిగాలిలాగే మాయమయిపోయాడు ప్రతి గుమాస్తా వేళ్ళతోనే క్రాపును సరిచేసుకుని షర్టు గుండీలు సరిగ్గా వున్నాయో లేవో చూసుకుంటున్నారు వున్న ముగ్గురు స్త్రీలూ ఇబ్బందిగా కదులుతున్నారు కుర్చీల్లోనే ఏ తొట్రుపాటూ లేకుండా నిబ్బరంగా వున్నది భారతి ఒక్కతే పేలిపోతున్న గుండెలతో నిశ్శబ్దంగా ఎదురు చూస్తుండిపోయింది

కారు దిగి నేరుగా సెక్షన్లోకి నడిచాడు కొత్త కలెక్టరు

"హెడ్ క్లర్క్ వెంకట్రావు " వెంటనే వున్న అతను ఒక్కొక్కరినే పరిచయం చేస్తుంటే చిరునవ్వుతో పలకరిస్తూ కరచాలనం చేస్తూ ముందుకు నడిచాడు కొత్త కలెక్టరు మాధవ, ఐ ఎ ఎస్

"శ్రీమతి భారతి

వినమ్రంగా చేతులు జోడించింది భారతి

ప్రత్యభివాదం చెయ్యాలన్న విషయం కూడా ఆ క్షణం మర్చిపోయాడు

ఎవరో చిన్నగా దగ్గిన శబ్దం విన్నాక మాత్రం హఠాత్తుగా తేరుకున్న మాధవ గొంతు సవరించుకున్నాడు "గుడ్ గుడ్ ఫ్రెండ్స్ మీ అందరిమధ్యా పని చేసే అవకాశం కలిగినందుకు చాలా సంతోషం ఇక్కడున్నంత కాలం నాకు మీ అందరి కో–ఆపరేషను పూర్తిగా వుంటుందని ఆశిస్తున్నాను ఆఁ అయ్ హావ్ ఫర్గాటెన్ టు ఇంట్రడ్యూస్ మై సెల్ఫ్ సారీ అయామ్ మాధవ నన్నూ మీలో ఒకడిగా భావించి నా విధి నిర్వహణలో తోడ్పడాలని మరొక్కసారి కోరుకుంటున్నాను గుడ్‌లక్ గుడ్ డే గబగబా చెప్పి భారతి వైపు చూడనైనా చూడకుండా బయట వరండా పక్కనున్న తన గది వైపు నడిచాడు

అందరూ 'హమ్మయ్య!' అనుకుంటూ కూర్చుంటున్న సమయంలోనే బయటనుండి మళ్ళీ అతడి కంఠం స్పష్టంగా వినిపించింది సెక్షన్లోకి

"ఆ పాపేమిటి లోనికలా పరుగెడ్తూంది ఎవరా పాప?

అది అది మన స్టాఫే అదే భారతిగారమ్మాయి సార్!

'అయితే మాత్రం? ఇలా పిల్లల్ని ఆఫీసుకు తీసుకురావడం నియమాలకు విరుద్ధం ఆఫీసు వర్క్‌కు అంతరాయం కలగడం నేను సహించను దయచేసి ఈ విషయాన్ని అందరికీ చెప్పండి!

ఆ కంఠం వినపడ్తూంటే ఆ గదిలో చీమ నడిచినా వినిపించేంత నిశ్శబ్దం ఏర్పడింది అందరి చూపులూ అప్రయత్నంగానే భారతి వేపు తిరిగినయి సానుభూతిగా

భారతి మాత్రం విప్పుకున్న చెవుల్లో ఆ మాటలు కత్తుల్లా గుచ్చుకున్నప్పుడు చిట్టి చేతుల్తో నడుమును చుట్టివేసి ఒళ్ళో తలదాచుకున్న కూతురును గట్టిగా అదిమి పట్టుకుంది

ఆ రోజు అర్ధరాత్రిదాకా వివిధ డిపార్ట్‌మెంట్సుకు చెందిన అధికారులను కలుసుకోవడంతోనే సరిపోయింది మాధవకు ఆ తర్వాత వారం రోజులపాటుజిల్లా పర్యటన

ఆనాడు పదిగంటలకు ఆఫీసు ముందు కారు దిగిన మాధవ చప్పున తల తిప్పిచూశాడు అదేదో దృష్టి నాకర్షించినప్పుడు

బొద్దుగా వున్న మూడేళ్ల పాప చెట్టునీడలో బండపై కూర్చుని వచ్చిపోయే వాహనాలను మనుషులనూ చూస్తూంటే బేలగా అమాయకంగా

తదేకంగా కనురెప్పకూడా కొట్టకుండా చూస్తున్నమాధవ గుండెల్లో కలుక్కుమంది ఆ పాపను చూస్తూంటే నరాల్లో మెలికలు తిరుగుతున్న ఒక సంజీవ స్మృతి పడగ విప్పి బుసలు కొట్టింది

## కృత్రిమ రక్తం

మానవ రక్తానికి ప్రత్యామ్నాయాలను ప్రస్తుతం అమెరికాలో పరీక్షిస్తున్నారు. కొలది సంవత్సరాలలో అవి రోగులకు లభ్యం కావచ్చునని శాస్త్రజ్ఞులు వెల్లడించారు.

ఈ రక్త ప్రత్యామ్నాయాలు, శరీరంలోని టిష్యూల మధ్య ప్రాణవాయువుని, బొగ్గుపులుసు వాయువు ప్రసరింప చేయగలవు. అవి శరీరంలోని రక్త కణాలకు ప్రత్యామ్నాయంగా పనిచేయగలవు. పలు దేశాలలో సంభవిస్తున్న రక్తం కొరతను ఈ ప్రత్యామ్నాయాలు పూడ్చగలవు. మరొకరి రక్తం ఎక్కించడం ద్వారా వచ్చే బాధలని సైతం ఈ కృత్రిమ రక్తం నివారించగలదు.

ఈ కృత్రిమ రక్త ప్రత్యామ్నాయాలను రక్తానికి మారుగా వాడవచ్చు. ఈ కృత్రిమ రక్తం వాడుకలోకి వచ్చినప్పుడు – ఒకరి రక్తం మరొకరికి సరిపడుతుందా లేదా – అనే సమస్య ఉండదని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

ఈ ప్రత్యామ్నాయానికి ఆధారం – ఫ్లోరో కార్బన్ ఎమల్షన్స్. ఇవి కృత్రిమ రసాయనాలు. ఇవి రక్తం నుంచిగానీ రక్తపు భాగాలనుంచి గానీ తయారైనవి కావు. మరొక ఆధారం – సహజ హెమోగ్లోబిన్ ద్రావకాలు.

ఈ కృషి ముఖ్య లక్ష్యం రక్తం తాలూకు ఎర్ర కణానికి ప్రత్యామ్నాయాన్ని కనుగొనటం అని డాక్టర్ జెరాల్డ్ మాస్ చెప్పారు. శరీరానికి ప్రాణ వాయువు సరఫరా చేయటంలో ఇది రక్తంగానే పని చేస్తుంది.

(యు. ఎస్. ఐ. ఎస్.)

దుర్భర దారిద్ర్యంలో పూర్తిగా చితికిపోయి ఇక దాని కర్కష పదఘట్టనల క్రింద ఇంకా ఇంకా నలిగిపోయే శక్తి క్షీణించిన ఒక స్త్రీమూర్తి ఆ గుడిసె చూరుకు వేలాడుతుంది ఎందుకో తెలియక గాలిలో వూగిసలాడుతున్న పాదాలు పట్టుకుని లాగుతున్న నాగుగేళ్ల కుర్రాడూ, - కరకుదేలిన రాజకీయ నాయకులు నడిపించే అనాథ శరణాలయంలో ఎదిగిన బాలుర మధ్య యిమడలేని ఒకబాబు ఒంటరిగా చెట్ల నీడలలో ఆ నీడల విన్యాసాలనూ చూస్తూ తల్లికోసం అలమటించిపోయిన ఒక అనాథ ముళ్లకంచె మధ్య వికసించాలని తాపత్రయ పడే ఒక చిన్నారి మొగ్గ

కణతలు రుద్దుకుంటూ తల విదిల్చాడు ఆ జ్ఞాపకాలను చెదరగొట్టాలన్నట్టుగా

"మన భారతమ్మగారి కూతురండీ పాపనే చూస్తున్న అయ్యగారితో చెప్పాడు డ్రైవరు వినయంగా

ఆమాట విననట్లే అక్కడినుండి వెళ్లిపోయాడు మాధవ

మధ్యాహ్నం కూజాలోని నీళ్లు వంచుకుందామని కిటికీవద్దకు వచ్చిన మాధవ మంత్ర ముగ్ధునిలా నిల్చుండిపోయాడలాగే

దట్టంగా అల్లుకున్న ఆ చెట్టుకింద . వెలుతురు మరకల్లా 'అక్కడక్కడ పడుతున్న ఎండా చెట్టు మొదట్లోని రాయిపై కూర్చుని కిలకిలా నవ్వుతున్న పాప టిఫిను బాక్సులోని అన్నాన్ని గోరుముద్దలు చేసి తినిపిస్తున్న భారతి

అదే భారతి ఆనాడు వెన్నెల్లో యమునా నది సవ్వడిలో ఎగిరే షైటను వయ్యారంగా అదుముకుంటూ భాష్యాన్ని భోధించిన ఆనాటి భారతే మనిషిలోని మానవత్వంపై విశ్వాసాన్ని పూర్తిగా చంపుకుని పరిసరాలతో సంబంధం లేకుండా స్తబ్దంగా బ్రతికే ఒక చెదరిన గుండెల్లో వూపిరు లూదిన భారతి ఆ అప్యాయతకు కలలోనైనా వూహించని ఆ ఆత్మీయతకు తట్టుకోలేక మూగబోయిన ఒక దౌర్భాగ్యున్ని 'నీ నీడగా నేనున్నానంటూ' దేవతలా ఔదార్చిన ఒకనాటి భారతి మానసికంగా సామాజికంగా ఎంతో ఎదిగిన ఆమెతో, 'నీతో జీవితాన్ని పంచుకోనీ!' అని అడగలేకపోయినప్పుడు, 'నేనే నీ వద్దకు దిగివస్తున్నాను ప్రేమకు ప్రేమే కావాలి యింకేమీ అక్కర్లేదు' అని చెప్పడానికి ఆమే దిగివస్తున్నప్పుడు అప్పుడు మాత్రం ఆ మార్గాన్ని రెండుగా చీల్చింది విధి చెరొకవైపూ నిర్దాక్షిణ్యంగా విసిరికొట్టింది కాలం అదే భారతి ఆనాటి భారతే యిప్పుడు యీ స్థితిలో ఏం జరిగింది?

* * *

"ఆనాటి పరిస్థితులకు తలవంచి అతడికి భార్యనయిన తర్వాత ఏడాదిదాకా భాగానే జరిగింది ఆ

## హేతువులు

వీళ్లను వెంటనే
ఉరి తియ్యండి
"ఎందుకని?"
అన్యాయం అంటూ
అరుస్తున్నారు
వాళ్లను వెంటనే
బంధించండి
"కారణ మేమిటి?
పాలకవర్గాన్నే
ప్రశ్నిస్తున్నారు.

— వీరపల్లి వీణావాణి

## జీవన ఋతువులు

తర్వాతే అతడి అసలు రూపం బయట పడసాగింది రెండేళ్లదాకా సంతానం వద్దంటే చదువు సాగించవచ్చని ఆ తర్వాత నచ్చిన వుద్యోగం చేయవచ్చని సంబర పడ్డాను చదువయిన తర్వాత వుద్యోగం వద్దంటే సరిపెట్టుకున్నాను - అప్పుడు గ్రహించాను పిల్లలు వద్దనడంలోని అతడి వుద్దేశం పెరుగుతున్న వ్యాపారం ఇంకా పెరగాలంటే ఎంతో మంది అధికారులను ప్రముఖులను సంతృప్తి పరచాలి అందుకు నన్నే సాధనంగా ఎంచుకున్నాడు నిరాకరించినప్పుడు చావుదెబ్బలు కొట్టాడు సిగరెట్టు పీకలతో కాల్చాడు అప్పటికే నేను గర్భవతిని అయినా భరించాను తన ప్రయత్నాన్ని మానుకున్నా హింసించడం మాత్రం మానలేదు .

"నాన్న దగ్గరకు వచ్చేద్దామనుకున్నాను. . దురదృష్టం వారినీ వదలలేదు నా పెళ్లిలో దక్కించుకున్న ఇల్లునూ . వ్యాపారాన్నీ ఎంతో కాలం నిలుపుకోలేకపోయారు అంతా పోయాక అద్దె యింట్లో గుండె ఆగి చచ్చిపోయాడు డాడీ! అప్పటికే మానసికంగా మసయిపోయిన నేను ఇంకా అలస్యం చేస్తే పుట్టబోయే బిడ్డనూ, నాకు జన్మ నిచ్చిన తల్లినీ యిద్దరినీ దూరం చేసుకుంటానని తేలిపోయిన తర్వాత ఆ యింటినుండి శాశ్వతంగా వచ్చేశాను నాన్నగారి స్నేహితుడొకాయన సహాయంతో అతి కష్టంగా విడాకులు పొందగలిగాను ఆడుతూ పాడుతూ చదువుకున్న చదువు జీవనాధారం అయింది ఈ జిల్లాకు ట్రాన్స్‌ఫరయ్యాక అమ్మపోయింది అందుకే మరో మార్గం లేక పాపను నాతో పాటు

అప్పటిదాకా ఒక్కసారి కూడా తలెత్తని భారతి వెక్కిళ్ళు ఎగసి పడడంతో మరి చెప్పలేకపోయింది

కుర్చీ హెడ్‌రెస్ట్‌పై తలవాల్చి కళ్లు మూసుకున్న మాధవలో ఆ కథ ఏ అణువును తాకిందో ఏ కణాల్ని తట్టి లేపిందో మరి వెన్నులో సన్నని వణకు ప్రారంభమయింది

కొన్ని క్షణాల భయంకర నిశ్శబ్దం తర్వాత తేరుకుంది భారతి కాని మాధవ కళ్లు మాత్రం ఇంకా తెరచుకోలేదు కణతల వద్దా మెడ పక్కభాగాల్లో దారాల్లా పైకుబికిన నరాలతో ఆ ఆకృతిని చూసి భయపడిపోయింది

ఏమండీ!" బెదురుతో నే పిల్చింది నెమ్మదిగా

మాధవలో చలనం కలిగింది

'ఆనాడు మీ పరిస్థితుల్లో ఆ మార్పు రానట్టయితే ఏం జరిగి వుండేదో కాని నేను మాత్రం మన పరిచయంలోని ప్రతి క్షణాన్నీ ఎంతో సుందరంగా వూహించుకున్నాను నీ పెళ్లయిన తర్వాత కూడా ఒకరి గురించి ఒకరికి తెలియని ఇన్నేళ్లూ నా జీవితంలోని ప్రతి దృశ్యంలోనూ నిలుపుకున్నాను అవును భారతీ- అది తప్పో మరేమో నేనెప్పుడూ ఆలోచించలేదు కానీ కాని ఎప్పుడో ఒకప్పుడు నీ వివాహం ఛిద్రమై కాలం సుడిగుండమై నీ జీవితాన్ని తనలోకి లాక్కుంటున్నప్పుడు . నేను ప్రత్యక్షం కావాలని నిన్నా వలయాల్లోంచి ఎత్తుకురావాలని నీ జీవితానికి నా బ్రతుకును తెరచాపగా చుట్టి నడిపించాలని ప్రతి వుదయం. ప్రతి రాత్రీ కలగనేవాన్ని ఆ వూహ వికృతమైందో కుసంస్కారమో నేనెప్పుడూ ఆత్మవిమర్శ చేసుకోలేదు కాని ఆ ఆలోచన మాత్రం సత్యం శాశ్వతం "

చిత్తరువులా వింటూండి పోయింది భారతి

"నా గురించి చెప్పాలంటే భారతీ నాలుగేళ్ల వయసునుండీ ఆనాడు మన పరిచయమయిన క్షణందాకా నాకు జీవితం లేదు ఆ తర్వాత ఏర్పడింది నీతోటి సాంగత్యమే ఇప్పటిదాకా మిగిలివున్నదీ నీ జ్ఞాపకాలు మాత్రమే ఇప్పుడు చెప్పు భారతీ "

అప్పుడు కళ్లు విప్పి సూటిగా చూశాడు ఎదురుగా కూర్చున్న భారతిని

ఇప్పుడు చెప్పు భారతీ నీకు భర్తగా, నీ పాపకు తండ్రిగా నన్నంగీకరిస్తావా?" ఎలాంటి తడబాటు లేకుండా ఆ నిర్ణయాన్ని రక్తంలో కలిపేసుకున్నట్టు సుస్పష్టంగా అడిగాడు

భారతి మాత్రం ఏమని జవాబు చెప్పుంది అంత సూటిగా అడిగిన ప్రశ్నకు

మరో అరగంటలో మాధవ, భారతి, పాప హెడ్ క్లర్క్ వెంకట్రావూ పి ఏ కూర్చున్నాక, రిజిస్ట్రార్ ఆఫ్ మారేజెస్ ఆఫీసు వైపు సాగిపోయింది కలెక్టరుగారి కారు □